# <u>చూడరమ్మ సతులాల</u>

**రచయిత:** శ్రీ తాళ్లపాక అన్నమాచార్య
**రాగం:** మధ్యమావతి రాగం
**తాళం:** ఏక తాళం
**క్రియలు:** 4

**<u>పల్లవి:</u>**
చూడరమ్మ సతులాల సోబాన పాడరమ్మ..........
చూడరమ్మ సతులాల సోబాన పాడరమ్మ |
కూడున్నది పతి చూడి కుడుత నాంచారి ||
సోబానే....... సోబానే.......
సోబానే....... సోబానే.......

**<u>చరణం-1:</u>**
శ్రీ మహాలక్ష్మియట సింగారాలకేమరుదు |
, కాముని తల్లియట చక్కదనాలకేమరుదు ||
సోముని తోబుట్టువట సొంపుకళలకేమరుదు |_____ 2
కోమలాంగి ఈ చూడికుడుత నాంచారి ||
|| చూడరమ్మ ||

**<u>చరణం-2:</u>**
కలశాబ్ధి కూతురట గంభీరాలకేమరుదు |
తలప లోక మాతయట దయ మరియేమరుదు ||
జలజ నివాసినియట చల్లదనమేమరుదు |_____ 2
కొలదిమీర ఈ చూడికుడుత నాంచారి ||
|| చూడరమ్మ ||

**<u>చరణం-3:</u>**
అమరవందితయట అట్టే మహిమయేమరుదు |
అమృతము చుట్టమట ఆనందాలకేమరుదు |
తమితో శ్రీ వేంకటేశు తానె వచ్చి పెండ్లాడె |_____ 2
కొమెర వయస్సు ఈ చూడికుడుత నాంచారి ||

|| చూడరమ్మ ||

Kshetra Carnatic Classical Music, Kuchipudi and Western Dance Classes
(Online/Offline)
Anjali Sudheer Bandari - **+91 9966200544.** Copyright © www.meanjalisudheer.com